TELANGANA RISING 2047


T-SAT


# టైమ్స్


E-Magazine from T-SAT NETWORK


జూలై 2025

Vol. VII, Issue 33




















టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్లీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

T-SAT

# టైమ్స్

E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
JULY 2025
Vol. VII, Issue 33
http:softnet.telangana.gov.in

## ఇ-మ్యాగజైన్




ఆలోచన, అభిప్రాయం, అనుభవం, జ్ఞానం ఆధారంగా “సామర్థ్యాలు” పనిచేస్తాయి. అంతేకాదు, దక్షత, ప్రతిభాపాతవాలు, నైపుణ్యాలు మనిషి విజయంలో కీలకపాత్ర పోషిస్తాయి. అందులో నైపుణ్యాలు “కలలను వాస్తవికతకు అనుసంధానించే వంతెనలు”. ఇవి యువతకు తమ కలలను వాస్తవికతగా మార్చడానికి, మెరుగైన భవిష్యత్తును రూపొందించడానికి శక్తినిస్తాయి. ప్రపంచ జనాభాలో సగం మంది ప్రాతినిధ్యం వహిస్తున్న నేటి యువతరం మన సమాజాన్ని మెరుగుపరచడంలో సహాయపడే అసమానమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ నేపథ్యంలో ప్రతీ సంవత్సరం జూలై 15న ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తోంది. యువతలోని సామర్థ్యాన్ని వెలికితీసేందుకు, ఉపాధిని మెరుగుపరచడానికి, వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి, స్థిరమైన అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి వాస్తవ ప్రపంచ నైపుణ్యాలను అందించడం ఎంత కీలకమో ఈ ప్రపంచ దినోత్సవం నొక్కి చెబుతుంది. 2025 ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం థీమ్, "AI మరియు డిజిటల్ నైపుణ్యాల ద్వారా యువత సాధికారత". ఇది నేటి సమస్యలను పరిష్కరించడానికి, సమ్మిళితమైన, స్థిరమైన, సంపన్నమైన భవిష్యత్తును సృష్టించడానికి ఎంతగానో తోడ్పడుతుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని నేటి యువత తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, వినూత్న ఆవిష్కరణలతో సమాజాభివృద్ధికి ఆలంబనగా నిలుస్తారని ఆశిద్దాం. ఓ యువతా లక్ష్యాన్ని అధిగమిస్తారు కదూ!

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*

- రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్–డి పోటీ పరీక్షలపై గైడెన్స్ క్లాసులు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: శిక్షణా తరగతులు
- ఇన్నోవేషన్ అండ్ ఫైనాన్షియల్ లిటరసీ ప్రత్యేక కార్యక్రమాలు
- కరెంట్ అఫైర్స్: జూన్ 2025 – తెలంగాణ అంశాలు
- దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగావకాశాల సమాచారం
- ఆరోగ్యమిత్ర: ఆంజియోప్లాస్టీలో ఆధునిక పద్ధతులు
- చరిత్రలో ఈ రోజు: ఈ వారం తేదీల ప్రాధాన్యతలు
- రైతుమిత్ర: ఆముదం పంట సాగు యాజమాన్యం – సూచనలు
- టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు

### రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్–డి పోటీ పరీక్షలపై గైడెన్స్ క్లాసులు




రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహిస్తున్న గ్రూప్–డి పోటీ పరీక్షలకు సంబంధించిన అవగాహన క్లాసులను ప్రతీ రోజు టి-సాట్ ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. గతవారం ప్రసారమైన క్లాసులలో ప్యూర్ మ్యాథ్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇండియన్ పాలిటీ అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ప్యూర్ మ్యాథ్స్ లో భాగంగా అప్లికేషన్స్ ఆఫ్ ట్రిగోనమెట్రీ, అలాగే దానికి సంబంధించిన పలు సమస్యలను, పెర్ముటేషన్స్ అండ్ కాంబినేషన్స్ ప్రోబ్లమ్స్ ను వివరించారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో డిఫెన్స్ సెక్టార్, ఎనర్జీ రిసోర్సెస్, న్యూక్లియర్ సెక్టార్ మొదలైన పాఠాలను సమగ్రంగా వివరించారు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో భాగంగా అర్థమెటిక్-సింపుల్ ఇంటరెస్ట్, కాంపౌండ్ ఇంటరెస్ట్, టైమ్ అండ్ వర్క్, పైప్స్ అండ్ సిస్టర్న్ అంశాలను కూలంకషంగా నిపుణులు బోధించారు. ఇండియన్ పాలిటీలో ప్రెసిడెంట్ అండ్ వైస్ ప్రెసిడెంట్, డిప్యూటీ జెనరల్ ఇన్ పార్లమెంట్, లెజిస్లేచర్ ప్రొసీడ్యూర్, స్టేట్ లెజిస్లేచర్, రాజ్యాంగ పరిపాలన మొదలైన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు నిపుణులు.

### RRB GROUP - D

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహిస్తున్న గ్రూప్–డి పోటీ పరీక్షలకు సంబంధించిన అవగాహన క్లాసులను ప్రతీ రోజు టి-సాట్ ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. గతవారం

Continued on page 02

### GENREAL STUDIES

ఉద్యోగమేదైనా, దానికి సంబంధించిన పోటీ పరీక్షకు సన్నద్ధం అవడం చాలా తెలివితో కూడుకున్న అంశం. పరీక్షకు సంబంధించిన సిలబస్, పుస్తకాలు, శిక్షణ కల్పిస్తున్న

Continued on page 03

### CURRENT AFFAIRS

జూన్ 2 ప్రతీ తెలంగాణ వ్యక్తికి అత్యంత ముఖ్యమైన రోజు. మన రాష్ట్రావిర్భావ దినోత్సవమైన 2వ తారీఖు గురించిన సమగ్ర సమాచారంతో టి-సాట్ నెట్వర్క్ ఈవారం

Continued on page 05

### AROGYAMITHRA

కొవిడ్ అనంతరం హార్ట్ ఎటాక్స్ సంఖ్య పెరుగుతూ వచ్చినా వయసుతో నిమిత్తం లేకుండా అన్ని వయసుల వారికి వస్తూ ఉండటం ఆందోళనకు గురి చేస్తోందని

Continued on page 08

### RAITHUMITHRA

నూనె గింజల పంటలలో ముఖ్యమైన పంట ఆముదం అని దాని ప్రత్యేకత గురించి ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు డా. ఎన్. నళిని తెలియజేశారు.

Continued on page 09

SUBSCRIBE NOW


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# RRB GROUP - D 2025

| |
|---|
| RRB Group D - Pure Maths - Applications of Trigonometry (Part-2) \| T-SAT |
| RRB Group D - General Science - Science & Technology - Defence Sector (Part-4) \| T-SAT |
| RRB Group D - Quantitative Aptitude - Arithmetic - Simple Interest (సరళ వడ్డీ) (Part-1) \|\| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - President and Vice President (Part-2) \| T-SAT |
| RRB Group D - General Science - Science & Technology - Defence Sector (Part-5) \| T-SAT |
| RRB Group D - Quantitative Aptitude - Arithmetic - Simple Interest (సరళ వడ్డీ) (Part-2) \|\| T-SAT |
| RRB Group D - Pure Maths - Trigonometry (Part-1) \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Devices Used In Parliament \| T-SAT |
| RRB Group D - Pure Maths - Trigonometry (Part-2) \| T-SAT |
| RRB Group D - General Science - Science & Technology - Energy Resources (శక్తి వనరులు) (Part-1) |
| RRB Group D - Quantitative Aptitude - Arithmetic - Compound Interest (చక్రవడ్డీ) (Part-1) \|\| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - Legislative Procedure \| T-SAT |
| RRB Group D - General Science - Science & Technology - Energy Resources (శక్తి వనరులు) (Part-2) |
| RRB Group D - Quantitative Aptitude - Arithmetic - Compound Interest (చక్రవడ్డీ) (Part-2) \|\| T-SAT |
| RRB Group D - Pure Maths - Trigonometry (Part-3) \| T-SAT |
| RRB Group D - Indian Polity & Constitution - State Legislature \| T-SAT |
| RRB Group D - Pure Maths - Trigonometry (Part-4) \| T-SAT |
| RRB Group D - General Science - Science & Technology - Energy Resources (శక్తి వనరులు) (Part-3) |
| RRB Group D - Quantitative Aptitude - Arithmetic - Time and Work (కాలం మరియు పని) (Part-1) \|\| T-SAT |
| RRB Group D - Governance (Public Administration) - Rajyangathaa Paripaalana (Part-1) \| T-SAT |
| RRB Group D - Governance (Public Administration) - Rajyangathaa Paripaalana (Part-2) \| T-SAT |
| RRB Group D - Pure Maths - Permutations and Combinations (Part-1) \| T-SAT |
| RRB Group D - General Science - Science & Technology - Nuclear Sector (అణురంగం) (Part-1) \| T-SAT |
| RRB Group D - Quantitative Aptitude - Arithmetic - Time and Work (కాలం మరియు పని) (Part-2) \|\| T-SAT |
| RRB Group D - Pure Maths - Permutations and Combinations (Part-2) \| T-SAT |
| RRB Group D - General Science - Science & Technology - Nuclear Sector (అణురంగం) (Part-2) \| T-SAT |
| RRB Group D - Arithmetic - Pipes and Cistern (పైపులు - తొట్టెలు) (Part-1) \| T-SAT |
| RRB Group D - Governance (Public Administration) - Ardham, Praadhaanyatha \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: శిక్షణా కార్యక్రమాలు




ఉద్యోగమేదైనా, దానికి సంబంధించిన పోటీ పరీక్షకు సన్నద్ధం అవడం చాలా తెలివితో కూడుకున్న అంశం. పరీక్షకు సంబంధించిన సిలబస్, పుస్తకాలు, శిక్షణ కల్పిస్తున్న విద్యాసంస్థల వెంట పరుగులు పెట్టడం, ఇవన్నీ ఔత్సాహికులకు ఇబ్బంది కలిగిస్తాయి. ఈ నేపథ్యంలో అన్నీ ఒకేచోట లభ్యమయేలా టి-సాట్ జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన శిక్షణా తరగతులు రూపొందించి ప్రసారం చేస్తుంది. ప్రతీవారం ప్రసారం అవుతున్న గైడెన్స్ క్లాసులను పరికిద్దాం. జనరల్ నాలెడ్జ్ కు సంబంధించి సమ్మిట్స్ అండ్ వెన్యూస్, ట్రైబ్స్ ఆఫ్ ఇండియా, భారతదేశానికి ఉన్న అంతర్జాతీయ సరిహద్దులు, ట్రేడ్ అగ్రీమెంట్స్ ఆఫ్ ఇండియా మొదలైన అంశాలు ప్రసారం కాగా, వెర్బల్ రీజనింగ్ లో కోడింగ్-అసమానతలు, సిరీస్ టెస్ట్, డైరెక్షన్స్, ర్యాంకింగ్స్ పాఠ్యాంశాలు బోధింపబడ్డాయి. ఇండియన్ ఎకానమీ సబ్జెక్టులో ప్రణాళికలు, ఇండియన్ ఫిస్కల్ సిస్టమ్-బడ్జెట్, జాగ్రఫీకి సంబంధించి భారతదేశం-ఉనికి, సోషల్ ఎక్స్క్లూజన్ కు సంబంధించిన యువత ఆందోళనలు పాఠ్యాంశాలను నిపుణులు వివరించారు. తెలంగాణ హిస్టరీలో జాక్ ఇతర నిరసన కార్యక్రమాలు, పార్లమెంటులో తెలంగాణ బిల్లు, ప్రాచీన చరిత్ర, శాతవాహనుల సమాజము-మతము వంటి కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

# GENERAL STUDIES

- General Knowledge -Awards Honours | General Studies for All Competitive Exams | T-SAT
- Verbal Reasoning - కోడింగ్ - అసమానతలు | General Studies for All Competitive Exams | T-SAT
- Social Exclusion - Yuvatha Andolanalu | General Studies for All Competitive Exams | T-SAT
- Telangana Movement - JAC ఇతర నిరసన కార్యక్రమాలు || General Studies for All CE | T-SAT
- General Knowledge - Summits & Venues | General Studies for All Competitive Exams | T-SAT
- Verbal Reasoning - Series Test (Part-1) | General Studies for All Competitive Exams | T-SAT
- Economy & Developments - Planning (Part-1) || General Studies for all Competitive Exams || T-SAT
- Telangana Movement - రాష్ట్ర ఏర్పాటులో UPA ప్రభుత్వం వైఖరి | General Studies for All CE
- Verbal Reasoning - Series Test (Part-2) | General Studies for All Competitive Exams | T-SAT
- Economy & Developments - Planning (Part-2) | General Studies for All Competitive Exams
- General Knowledge- Tribes in India (భారతీయ తెగలు) |General Studies for All Competitive Exams | T-SAT
- Telangana Movement - పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు | General Studies for All CE | T-SAT
- General Knowledge - International Boundaries of India | General Studies for All Competitive Exams
- Logical Reasoning - Directions (దిక్కులు) (Part-1) || General Studies for All Competitive Exams
- Economy & Developments - Planning (Part - 3) | General Studies for All Competitive Exams
- Telangana History (Modern)- పరిచయం - ప్రాచీన చరిత్ర (Part-1) | General Studies for All CE | T-SAT
- Logical Reasoning - Directions (దిక్కులు) (Part-2) || General Studies for All Competitive Exams


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| |
|---|
| Telangana History (Modern) - పరిచయం - ప్రాచీన చరిత్ర (Part-2) \| General Studies for All CE |
| Economy & Developments - Indian Fiscal System Budget(P-1) \|General Studies for All Competitive Exams |
| General Knowledge - Trade Agreements of India (వాణిజ్య ఒప్పందాలు) \| GS for All Competitive Exams |
| General Knowledge - Foreign Policy of India \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Verbal (Logical) Reasoning - Rankings (ర్యాంకింగ్స్) \| General Studies for All Competitive Exams |
| Economy & Developments - Indian Fiscal System Budget(P-2) \|General Studies for All Competitive Exams |
| Telangana History (Ancient) - శాతవాహనుల సమాజము - మతం, సాహిత్యం \|\| General Studies for All CE \| T-SAT |
| Economy & Developments - FRBM Act (Budget), Finance Commission (Part-3) \| General Studies for All CE |
| Telangana History (Ancient) - Shathavahanulu (శాతవాహనులు) (Part-1) \| GS for All CE \|\| T-SAT |
| Indian Geography - భారతదేశం - ఉనికి \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Verbal Reasoning - Sitting - Arrangement (Part-1) \| General Studies for All Competitive Exams \| TSAT |


## చరిత్రలో ఈ రోజు – జులై 14

- ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఎం.ఎస్.విశ్వనాథన్ మరణం – 2015
- ఆర్ఎస్ఎస్ మాజీ చీఫ్ రాజ్జు భయ్యా మరణం – 2003
- ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం (బాస్టిల్లె పతనం) – 1789
- స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, గరిమెళ్ల సత్యనారాయణ జననం – 1893
- మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎస్ బి చవాన్ జయంతి – 1920
- తెలుగు సినిమా నటుడు, రచయిత, తనికెళ్ళ భరణి పుట్టినరోజు – 1954
- శ్రీలంకకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు హసన్ తిలకరత్నె పుట్టినరోజు – 1967
- మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కైలాష్ జోషి పుట్టినరోజు – 1929

“ఇబ్బంది పెట్టిన వారిపై బలహీనులు పగను, బలవంతులు క్షమను కలిగివుంటే తెలివైన వారు వేటినీ పట్టించుకోరు” – ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఇన్నోవేషన్ అండ్ ఫైనాన్షియల్ లిటరసీ ప్రత్యేక కార్యక్రమాలు





వినూత్న ఆవిష్కరణల వలన సమాజానికి కలిగే లాభాలు, మార్కెట్ తీరుతెన్నులు గురించి ఈ వారం ఇన్నోవేషన్ కార్యక్రమాలు కొనసాగాయి. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆసు యంత్రం ఆవిష్కర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం మాట్లాడుతూ సులభమైన, వినూత్నమైన తరహాలో దేనినైనా ఆవిష్కరించాలనే తపన మనలో కలిగినప్పుడు, సమస్యను సవాలు చేసినప్పుడు కొత్త ఆవిష్కరణలు రూపొందుతాయని అన్నారు. తన మాతృమూర్తి పడుతున్న కష్టాన్ని చూసి ఎన్నో ప్రయత్నాల తరువాత తను ఆవిష్కరించిన ఆసు యంత్రానికి పలువురి ప్రశంసలు లభించడం తన కష్టానికి ఫలితం దక్కిందని అంటారు మల్లేశం. శుక్రవారం నాటి ఫైనానిషియల్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా మార్కెట్ ను అర్థం చేసుకుందాం అంటూ జిఎన్ఐటిఎస్ కాలేజ్ విద్యార్థిణులు హిరణ్మయి, మానస తమ అభిప్రాయాలను వివరించారు. డిమాండ్ అండ్ సప్లై ల ఆధారంగా మార్కెట్ లోని వస్తువుల కొనుగోళ్ళు, అమ్మకాలు ఆధారపడి ఉంటాయని వివరించారు. అలాగే డిమాండ్, సప్లై లు ఏ ఏ సమయాలలో ఎలా మారుతూ ఉంటాయి, వినియోగదారుడు, అమ్మకందారుడి మధ్య సంబంధాలు ఎలా ఉంటాయో చార్టుల రూపంలో సమగ్రంగా వివరించారు.

## చరిత్రలో ఈ రోజు – జులై 15

- భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త దుర్గాబాయి దేశ్‌ముఖ్ పుట్టినరోజు – 1909
- కోకా సుబ్బారావు జన్మదినం (భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి) – 1902
- కె.ఎల్. రావు (ఇంజనీర్) జయంతి – 1902
- ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం
- హెచ్‌పిసిఎల్ నిర్మాణ దినం – 1974
- భారతదేశంలో టెలిగ్రాఫ్ వ్యవస్థ మూసివేయబడింది – 2013
- సత్యసాయి బాబా యొక్క "మహాసమాధి" పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం వద్ద ఆవిష్కరించబడింది – 2011
- భారత రత్న పురస్కార గ్రహీత కె.కామరాజ్ జననం – 1903
- సినీ కథా రచయిత డి.వి.నరసరాజు జననం - 1920

## కరెంట్ అఫైర్స్: జూన్ 2025 – తెలంగాణ అంశాలు




జూన్ 2 ప్రతీ తెలంగాణ వ్యక్తికి అత్యంత ముఖ్యమైన రోజు. మన రాష్ట్రావిర్భావ దినోత్సవమైన 2వ తారీఖు గురించిన సమగ్ర సమాచారంతో టి–సాట్ నెట్వర్క్ ఈవారం కరంట్ అఫైర్స్ కార్యక్రమాల్ని ప్రసారం చేసింది. కొమరం భీమ్ టైగర్ కారిడార్ ఎందుకు వార్తల్లో నిలిచింది, హైదరాబాద్ – గూగుల్ బాగస్వామ్యంలో సరికొత్తగా చేరిన కలికితురాయేంటి, ఇక మనకే ప్రత్యేకమైన ఆషాడ బోనాల వైభవం, అత్యంత అధునాత యుద్ధ విమానం రాఫెల్ తయారీలో హైదరాబాద్ ప్రాతినిధ్యమేంటి, మన సింగరేణి సిగలో చేరిన మరో గొప్పతనం ఏంటి, రికార్డు స్థాయిలో 9రోజుల్లో 9వేల కోట్లను తెలంగాణ రైతాంగానికి అందించిన రైతు భరోసా పథకం వివరాలు, ఫ్యూచర్ సిటీతో పాటు అనేక ప్రభుత్వ నిర్ణయాలు, ఇతరత్రా ముఖ్యమైన అంశాలు ఇందులో తెలుసుకోవచ్చు.

“భవిష్యత్తు అంటే… మనకు ఎదురయ్యే కాలంగా కాదు, మనం సృష్టించుకున్న కాలంగా ఉండాలి” – అబ్రహాం లింకన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# ఔత్సాహిక నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ సమాచారం

## ఉద్యోగాలు :

- నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లో అప్రెంటిస్ పోస్టులు
- హైదరాబాద్ – నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ లో మేనేజర్ పోస్టులు
- గోవా షిప్ యార్డ్ లిమిటెడ్ లో నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- భువనేశ్వర్ – ఈస్ట్ కోస్ట్ రైల్వేలో టెక్నీషియన్ పోస్టులు
- కోల్ కతా – ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాలో అప్రెంటిస్ పోస్టులు
- న్యూఢిల్లీ–ఢిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డ్ లో టీచింగ్, మెడికల్(గ్రూప్–బి, సి) పోస్టులు
- న్యూఢిల్లీ – ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో గ్రూప్–బి, సి  పోస్టులు
- భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ లో ఆర్టిసన్ గ్రేడ్–4 పోస్టులు
- న్యూఢిల్లీ – సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ లో గ్రూప్–ఎ, బి, సి  పోస్టులు
- కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్ లో గ్రూప్–డి పోస్టులు
- ముంబై – స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్ పోస్టులు
- హెచ్.పి.సి.ఎల్, రాజస్థాన్ రిఫైనరీ లిమిటెడ్ లో ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- ముంబై – రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ లో బాయిలర్ ఆపరేటర్, టెక్నీషియన్ తదితర పోస్టులు
- విశాఖపట్నం – ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ లో ట్రెయినర్, మిల్లింగ్ ప్రోగ్రామర్ కమ్ ఆపరేటర్ పోస్టులు
- హైదరాబాద్ – భారత్ డైనమిక్స్ లిమిటెడ్ లో ట్రెయినీ ఇంజినీర్, ట్రెయినీ అసిస్టెంట్స్, ట్రెయినీ ఆఫీసర్స్, ట్రెయినీ డిప్లొమా అసిస్టెంట్ తదితర పోస్టులు
- బామర్ లారీ అండ్ కంపెనీ లిమిటెడ్ లో సీనియర్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, మేనేజర్ తదితర పోస్టులు
- హైదరాబాద్ – రాజేంద్రనగర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ లో ప్రాజెక్ట్ ఆఫీసర్, జూనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ తదితర పోస్టులు
- స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు


All Rights Reserved. Copyright ©2019 by SoFTNET
Continuation...

- ఇటార్సీ – ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో కెమికల్ ప్రాసెస్ వర్కర్ పోస్టులు
- ఐబిపిఎస్ లో ప్రొబేషనరీ ఆఫీసర్, మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు
- నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితర పోస్టులు
- మెదక్ – ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో డిప్లొమా టెక్నీషియన్, జూనియర్ టెక్నీషియన్ పోస్టులు
- నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ లో డిప్యూటీ మేనేజర్ పోస్టులు
- తిరుపతి – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో టెక్నికల్ ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- ముంబై – టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో హెల్ప్ లైన్ సూపర్ వైజర్, సీనియర్ కౌన్సెలర్ తదితర పోస్టులు
- ఇండియన్ కోస్ట్ గార్డ్ లో అసిస్టెంట్ కమాండెంట్ గ్రూప్–ఏ గెజిటెడ్ ఆఫీసర్ పోస్టులు

## చరిత్రలో ఈ రోజు – జులై 16

- ప్రపంచంలోని మొట్టమొదటి అణు బాంబు USA ప్రయోగాత్మకంగా పేల్చింది - అణు యుగం ప్రారంభం – 1945
- ముస్లిం (ఇస్లామిక్) హిజ్రీ క్యాలెండర్ ప్రారంభమైంది - 622 CE
- అరుణ అసఫ్ అలీ (స్వాతంత్ర్యోద్యమ నాయకురాలు) పుట్టినరోజు – 1909
- ఐసిఎఆర్ పునాది రోజు – 1929
- తంజావూరు జిల్లాలోని కుంబకోణం పట్టణంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో 87 మంది పాఠశాల పిల్లలు మరణించారు – 2004
- లారీ సాంగర్స్ (వికీపీడియా సంపాదకుడు) పుట్టినరోజు – 1968
- ఐక్యరాజ్య సమితి మొదటి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలీ జన్మదినం – 1896
- భారత హాకీ జట్టు యొక్క మాజీ సారథి ధనరాజ్ పిళ్ళై పుట్టినరోజు – 1968
- మహారాష్ట్ర పోలీసులు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగు దేశమ్ పార్టీ ప్రతినిధి బృందాన్ని నాందేడ్‌లో అరెస్టు చేసి, వివాదాస్పదమైన బాబ్లీ ప్రాజెక్టును సందర్శించే ప్రయత్నాన్ని విఫలమయ్యారు – 2010
- భారతీయ నటి, మోడల్ కత్రినా కైఫ్ పుట్టినరోజు - 1983

"కాలాన్ని వృథా చేయడమంటే నిన్ను నువ్వు దోపిడీ చేసుకోవడమే" – గౌతమ బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు – జులై 17

- ఆడమ్ స్మిత్ (స్కాటిష్ ఆర్థికవేత్త ) మరణం – 1790
- దక్షిణ కొరియా రాజ్యాంగ దినం
- అంతర్జాతీయ న్యాయం కోసం ప్రపంచ దినోత్సవం
- ప్రపంచంలోని చౌకైన కారు రోడ్లపైకి రావడంతో ముంబైకర్ అశోక్ రఘునాథ్ విచారే టాటా నానో యొక్క మొదటి యజమాని అయ్యారు – 2009
- తెలుగు సినీ నటుడు రంగనాథ్ పుట్టినరోజు – 1949

## ఆరోగ్యమిత్ర: ఆంజియోప్లాస్టీలో ఆధునిక పద్ధతులు



కొవిడ్ అనంతరం హార్ట్ ఎటాక్స్ సంఖ్య పెరుగుతూ వచ్చినా వయసుతో నిమిత్తం లేకుండా అన్ని వయసుల వారికి వస్తూ ఉండటం ఆందోళనకు గురి చేస్తోందని సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కళా జితేందర్ జైన్ అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో “ఆంజియోప్లాస్టీలో ఆధునిక పద్ధతులు” అనే అంశంపై డా. జితేందర్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో క్యాన్సర్ కంటే గుండె జబ్బులే ప్రమాదకరమని పేర్కొన్నారు. హార్ట్ ఎటాక్స్, బ్రెయిన్ స్ట్రోక్స్, కిడ్నీ సంబంధమైనవి గుండె జబ్బులని పేర్కొంటూ అలాంటివాటికి వేసే ఆంజియోప్లాస్టీ పద్ధతుల గురించి వివరించారు. అలాగే స్టెంట్ ప్లేస్మెంట్ సమయంలో ఎన్వీఎస్, ఒసీటీ ఎలా సహాయపడతాయి? డ్రగ్–ఎలుటింగ్ స్టెంట్లు అంటే ఏమిటి? అవి ఎందుకు మంచివి? వైద్యం తర్వాత కరిగిపోయే స్టెంట్లు ఉన్నాయా? స్టెంట్ నిజంగా అవసరమా? యాంజియోగ్రఫీలో అధునాతన పద్ధతులు ఏమైనా ఉన్నాయా? సాంప్రదాయ ఆంజియోగ్రఫీ కంటే సీటీ ఆంజియోగ్రఫీ ఎలా సురక్షితం? మొదలైన విషయాలను కూలంకషంగా వివరించారు డాక్టర్ జితేందర్ జైన్.

## చరిత్రలో ఈ రోజు – జులై 18

- దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా జన్మదినం – 1918
- తెలుగు సినీ నటుడు ఎస్.వి.రంగ రావు మరణ వార్షికోత్సవం – 1974
- ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం భవనం వెంకట్రామ్ రెడ్డి జయంతి – 1931
- నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవం (UNO)
- జయ చమరాజా వాడియార్ (మైసూర్ మహారాజా) జన్మదినం – 1919
- ప్రముఖ సినీనటి సౌందర్య జననం – 1972
- బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా పుట్టినరోజు – 1982
- నెల్సన్ మండేలా 80 సంవత్సరాల వయసులో వివాహం చేసుకున్నాడు – 1998

“మితిమీరిన స్వేచ్ఛ సమానత్వాన్ని హరించి వేస్తుంది” – అంబేడ్కర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు - జులై 19

- భారతీయ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త జయంత్ విష్ణు నార్లేకర్ పుట్టినరోజు – 1938
- కేంద్ర ప్రభుత్వం 14 బ్యాంకులను జాతీయం చేసింది – 1969
- స్వాతంత్ర్య సమరయోధుడు గొట్టిపతి బ్రహ్మయ్య మరణ వార్షికోత్సవం – 1984
- తెలుగు సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్ పుట్టినరోజు – 1958
- పూర్వపు భారత క్రికెట్ ఆల్‌రౌండర్ అయిన రోజర్ బిన్నీ పుట్టినరోజు – 1955
- ఖ్వాజా నజీముద్దీన్ జననం – 1894
- 1957 సిపాయిల తిరుగుబాటు ప్రారంభకులలో ఒకడు మంగళ్ పాండే జననం - 1827



### రైతుమిత్ర: ఆముదం పంట సాగు యాజమాన్యం – సూచనలు

నూనె గింజల పంటలలో ముఖ్యమైన పంట ఆముదం అని దాని ప్రత్యేకత గురించి ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు డా. ఎన్. నళిని తెలియజేశారు. ఆముదం పంటకు వాణిజ్య పరంగా ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఆముదం పంట సాగుకు ఏ కాలం అనుకూలమో తెలుపుతూ, అనుకూలమైన నేలలను ఎంచుకోవాలని తెలిపారు. ఆముదం నూనె గింజల సాగు తగ్గడానికి గల కారణాలను తెలియజేశారు. అదేవిధంగా ఆముదం పంట సాగులో వచ్చే తెగులు, కలుపు, కీటకాల నివారణ చర్యలు, వరుసల మధ్య దూరం, విత్తనోత్పత్తి, సస్యరక్షణ, నీటి యాజమాన్యం గురించి తగిన జాగ్రత్తలు పాటించాలని వివరించారు. అలాగే ఆముదం పంటల రకాలను, యాంత్రీకరణ పద్ధతులు, అనువైన రసాయన ఎరువులు వాడి ఎక్కువ లాభం పొందవచ్చునని రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

## చరిత్రలో ఈ రోజు - జులై 20

- గ్రెగర్ మెండెల్ (శాస్త్రవేత్త) పుట్టినరోజు – 1822
- సర్ ఎడ్మండ్ హిల్లరీ (పర్వతారోహకుడు) పుట్టినరోజు – 1919
- నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై అడుగు పెట్టిన మొదటి వ్యక్తి అయ్యాడు – 1969
- గుగ్లిఎల్మో మార్కోని (రేడియో ఆవిష్కర్త) మరణ వార్షికోత్సవం – 1937
- బాలీవుడ్ నటుడు నసీరుద్దీన్ షా పుట్టినరోజు – 1950
- అమెరికాలో జన్మించిన, కరాటే యోధుడు మరియు నటుడు బ్రూస్ లీ మరణం - 1973

"ధైర్యవంతుడు అంటే భయం తెలియని వాడు కాదు, దాన్ని జయించిన వాడు" –నెల్సన్ మండేలా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

జూలై 22nd Horticulture

04:00PM – 05:00PM

జూలై 23rd Saagu Chattalu

04:00PM – 05:00PM

జూలై 25th Aarogya Mithra

04:00PM – 05:00PM

జూలై 26th Vyavasayam

04:00PM – 05:00PM

జూలై 27th Spoorthy

11:00AM – 12:00PM





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జూలై 21st RYTHUMITHRA<br>04:00PM – 05:00PM<br>జూలై 21 నుంచి జూలై 27 వరకు VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br>జూలై 21 నుంచి జూలై 27 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>జూలై 21 నుంచి జూలై 27 వరకు CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>జూలై 21 నుంచి జూలై 27 వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM<br>జూలై 24th MANO MITHRA<br>04:00PM – 05:00PM<br>జూలై 21 నుంచి జూలై 27 వరకు RRB GROUP-D<br>05:00PM – 05:30PM 05:30PM – 06:00PM<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM | జూలై 21 నుంచి జూలై 27 వరకు RRB GROUP-D<br>05:00AM – 05:30AM 05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>జూలై 21 నుంచి జూలై 27 వరకు SIET<br>10:00AM - 10:30AM 10:30PM - 11:00PM<br>12:30PM – 01:00PM 01:55PM - 02:25PM<br>02:40PM - 03:10PM 03:35PM - 04:05PM<br>04:10PM – 04:40PM<br>జూలై 27th AAROGYAMITHRA 11:00AM – 12:00PM<br>జూలై 27th MANOMITHRA 12:00PM – 01:00PM<br>జూలై 21 నుంచి జూలై 27 వరకు DR. BROAU<br>01:00PM – 01:55PM<br>జూలై 21 నుంచి జూలై 27 వరకు CURRENT AFFAIRS<br>03:10PM – 03:35PM<br>జూలై 21 నుంచి జూలై 27 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 05:30PM 05:30PM - 06:00PM<br>09:00PM - 09:30PM 09:30PM - 10:00PM<br>జూలై 21st Spoorthy<br>06:30PM – 07:30PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe
LIKE US ON facebook
Follow us on X
https://www.youtube.com/tsatnetwork https://www.facebook.com/tsatnetwork https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET